క్లుప్తంగా

సీసీఐ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్


రికార్డులు పరిశీలిస్తున్న అశ్విని తానాజీ వాకడే

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామ పరిధి ప్రశాంత్‌భవన్‌లో స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూట్ (సీసీఐ) కేంద్రాన్ని మంగళవారం అనదపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. కేంద్రంలో అందుతున్న సేవలను సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. సీసీఐ నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మీ, డీసీపీవో పర్వీన్, డిస్ట్రిక్ ఇమ్యూనైజేషన్ అధికారి సాజిత, వైదులు పృథ్వి, రమేశ్, శాంత, ఎన్జీవో ప్రతినిధి రమాదేవి, సీసీఐ ఇంచార్జి బాలసంజీవని పలువురు పాల్గొన్నారు.

రైతు వేదికల్లో యూరియా పంపిణీ



గన్నేరువరం: మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్న గ్రామాలు మినహా మిగతా గ్రామాలకు రైతువేదికల ద్వారా యూరియా, ఎరువుల పంపిణీ చేయనున్నామని మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి తెలిపారు. మంగళవారం మాట్లాడుతూ... సొసైటీలకు మాత్రమే యూరియా ఉచిత రవాణా ఉన్నందున ఇక మీదట డీసీఎంఎస్ సెంటర్లకు యూరియా కేటాయింపు జరగదని, రైతుల సౌకర్యార్థం రైతు వేదికల్లో యూరియా పంపిణీ ఏఈవోల ఆధ్వర్యంలో చేపట్టనున్నామని, మాదాపూర్ రైతువేదికలో హన్మాజీపల్లి, గోపాలపూర్, మాదాపూర్ గ్రామరైతులు, ఖాసీంపేట రైతువేదికలో మైలారం, సాంబయ్య పల్లి, పారువెల్ల, ఖాసీంపేట రైతులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గన్నేరువరంలో యస్వాడ, చొక్కారావుపల్లి, చాకలివానిపల్లి, గన్నేరువరం రైతులు ఎరువులు, జంగపల్లి సొసైటీలో గునుకుల కొండాపూర్, గుండ్లపల్లి, చీమలకుంటపల్లి, పీచుపల్లి, జంగపల్లి గ్రామాల రైతులు ఎరువులు తీసుకోవాలని సూచించారు. ఇక మీదట వేరే గ్రామాల రైతులు సొసైటీల వద్ద ఎరువుల కోసం వేచి చూడకుండా రైతువేదికల్లో తీసుకోవాలన్నారు. రైతు వేదికల్లోకి స్టాకు రాగానే ఏఈవోలు రైతులకు టోకెన్లు ఇచ్చి ఎరువులు పంపిణీ చేస్తారని తెలిపారు.

అన్నదాత కన్నీరు

ఇల్లందకుంట: తెలుగు రాష్ట్రాల్లో యూరియా కొరతతో అన్నదాత కన్నీరు కారుస్తున్నాడని జనతాదళ్ (సెక్యులర్)పార్టీ జేడీఎస్ రాష్ట్రకార్యదర్శి వాసు వడ్లూరి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే రైతులు ఎరువు కోసం ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులోకి తీసుకువచ్చి ప్రభుత్వాలు చిత్తశుద్ధి నిరూపించుకోవాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.

సన్మానం


సన్మానిస్తున్న దేవికరాజశేఖర్‌గౌడ్

రామడుగు: రామడుగు ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించిన రంగనాథశర్మను మంగళవారం మాజీ ఎంపీటీసీ గుర్రం దేవికరాజశేఖర్ గౌడ్ ఎమ్మార్సీ భవనంలో శాలువా సన్మానించారు. అనంతరం ఎంఈవోకు శుభాకాంక్షలు తెలిపారు.

నియామకం

ఇల్లందకుంట: మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన గీతకార్మికుడు బొమ్మిడి గణపతిరాజ్‌గౌడ్‌ను సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్‌గా నియమిస్తూ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కే వీరాస్వామిగౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గణపతిరాజ్‌గౌడ్ మాట్లాడుతూ... గీతకార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, పాపన్న స్ఫూర్తితో రాజకీయాలకు అతీతంగా సేవలు అందిస్తానన్నారు. అనంతరం బాధ్యత అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పీఎం విశ్వకర్మ పథకం వరం



శంకరపట్నం: పీఎం విశ్వకర్మ పథకం బీసీలకు వరమని బీసీ సంఘం నాయకుడు అభిలాష్ అన్నారు. కేశవపట్నంలో విశ్వకర్మ పథకం ద్వారా మంజూరైన రూ.30 వేల విలువ చేసే కిట్టును లబ్ధిదారులు రవీంద్రాచారి, కృష్ణకు అందజేశారు.

తాత్కాలిక మరమ్మతులే..

- లింగాపూర్-వెల్ది గ్రామాల మధ్య శాశ్వత బ్రిడ్జి నిర్మించేదెన్నడో
- భయంభయంగా ప్రయాణం

మానకొండూర్‌రూరల్: మండలంలోని వేగురుపల్లి మార్గంలో లింగాపూర్-వెల్ది గ్రామాల మధ్య చిన్న బ్రిడ్జి వరదకు కొట్టుకుపోయి ప్రమాదకరంగా తయారైంది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు భయంభయంగా బ్రిడ్జిపై నుంచి ప్రయాణం సాగిస్తున్నారు. ఈదులగట్టెపల్లి, అన్నారం, రంగపేట గ్రామాల్లోని చెరువుల మత్తడి, వరద నీరు బ్రిడ్జి గుండా ప్రవహిస్తూ మానేరు వాగులో చేరుతుంది. ఇటీవల కురిసిన వర్షాలకు బ్రిడ్జి కొట్టుకుపోయింది. గతంలో అధికారులు నామమాత్రంగా మరమ్మతులు చేపట్టినా ఫలితం లేకుండాపోయింది. భారీ వర్షం కురిస్తే ఈమార్గంలో ఆర్టీసీ బస్సు రాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. నామమాత్రంగా పైపులు ఏర్పాటు చేసి మొరంతో చదును చేశారు. వర్షాలు కురుస్తే పైపులు వరద ప్రవాహానికి కొట్టుకుపోతాయని, అధికారులు, నాయకులు స్పందించి శాశ్వత బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


పైపులు, మట్టితో ఏర్పాటు చేసిన రోడ్డు



హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నిర్వహణ గాలికొదిలేశారు. పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో జిమ్ పరికరాలు, పరిసరప్రాంతం అస్తవ్యవస్తంగా తయారైంది. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని జిమ్ పరిసర ప్రాంతాలు శుభ్రం చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
జయేందర్, పంచాయతీ కార్యదర్శి, సెల్ నంబర్ : 7337433613

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


మానకొండూర్: విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, టీచర్లు

మానకొండూర్: మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు రింగ్ టెన్నీస్, యోగాలో జిల్లా, జోన్, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచారు. యోగాలో పి. దీపక్ జాతీయస్థాయిలో హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగిన పోటీల్లో బంగారు పతకం, అండర్ 8 -10 విభాగంలో ఐదో తరగతి విద్యార్థి ఆదిత్య గోల్డ్ మెడల్, అండర్ 10- 12 విభాగంలో టీ. హర్షిత్, జే.అశ్విత్ బి. సాకేత్ వివిధ పతకాలు సాధించారు. రింగ్ టెన్నీస్ విభాగంలో ఉత్తరప్రదేశ్ లక్నోలో జరిగిన జాతీయ స్థాయి టీం చాంపియన్‌షిప్‌లో పదో తరగతి విద్యార్థులు పి.విశ్వనాథ్, బి.అనిల్, తొమ్మిదో తరగతి విద్యార్థులు జి.శ్రీవర్ధన్ సిల్వర్ మెడల్స్, ప్రశంసా పత్రాలు పొందగా హెచ్ఎం శ్రీ గోలి జగన్నాథం మంగళవారం బహూకరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కొమురయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రేణుక, టీచర్లు అశోక్ రెడ్డి, శివప్రసాద్, మనోహర్, నరసింహచారి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి ఎస్జీఎఫ్ పోటీలు మంగళవారం కొనసాగాయి. వివిధ పాఠశాలలకు చెందిన 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం బాదం సురేశ్, నరహరి, ఎస్జీఎఫ్ సెక్రటరీ శ్రీలత, పీడీలు శ్రీనివాస్, ప్రేమలత, రేణుక, వివిధ పాఠశాల పీటీలు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని సిరిసేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలబాలికలకు మండల స్థాయి ఎస్జీఎఫ్ అండర్ 14- 17 పోటీలను మంగళవారం మండల ప్రత్యేక అధికారి కమలాకర్‌రెడ్డి, జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ రాజమల్లు, ఎంపీడీవో, మండల విద్యాధికారి అట్టహాసంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ సెక్రటరి సత్యనారాయణ, ఫిజికల్ డైరెక్టర్ ఉమాదేవి, కేజీబీవీ పీటీ రజిత, సిరిసేడు హెచ్ఎం జగదీశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం మోడల్ స్కూల్‌లో మంగళవారం గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేతిరాతపై పోటీలు నిర్వహించారు. నైపుణ్యం కనబర్చిన విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకుడు జగదీశ్వర్ డిక్షనరీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జమ్మికుంట: వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు


ఇల్లందకుంట: కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు


బహుమతులు అందిస్తున్న జగదీశ్వర్

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు


ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ రమేశ్

చిగురుమామిడి: మండలంలోని జర్నలిస్టులకు దీపావళి నాటికి ఇళ్ల స్థలాలు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో పంపిణీ చేస్తామని తహసీల్దార్ ఎం రమేశ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం చిగురుమామిడి శివారులోని పొంబండ వద్ద 840, 841 సర్వే నంబర్లను పరిశీలించారు. అనంతరం రమేశ్ మాట్లాడుతూ.. త్వరలోనే ప్రభుత్వ భూమికి హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని సర్వేయర్ బాలమురళీకృష్ణకు ఆదేశించారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంపిణీ చేస్తామన్నారు. తహసీల్దార్ వెంట చిగురుమామిడి ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షుడు కొంకట బాలయ్య, ప్రధానకార్యదర్శి రాకం కరుణాకర్, ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు వేల్పుల క్రాంతికుమార్ ఉన్నారు.

ఎండలో పూజలు.. భక్తుల ఇక్కట్లు


ఎండలోనే వాహన పూజచేయిస్తున్న భక్తులు


సీఐ దంపతులను సన్మానిస్తున్న రాజిరెడ్డి

మానకొండూర్: మండలంలోని గట్టుదుద్దెనపల్లి శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులు నీడ సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆలయం వద్ద నిత్యం వాహనపూజలు జరుగుతుంటాయి. గుడి గాలిగోపురం పనులు జరుగుతుండగా తూర్పు దిశగా ఉన్న సీసీరోడ్డుపై వాహన పూజలు చేస్తున్నారు. ఉదయం వేళ ఇబ్బంది లేకున్నా మధ్యాహ్న సమయంలో వాహనపూజకు వచ్చే భక్తులు ఎండలో అవస్థలుపడుతున్నారు. భక్తులకు నీడ సౌకర్యం కల్పించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని భక్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా టెంట్ లేదా చలువ పందిళ్లు వేసి నీడ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

మత్స్యగిరీంద్రస్వామిని దర్శించుకున్న సీఐ

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామిని హుజూరాబాద్‌రూరల్ సీఐ వెంకట్ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ అర్చకుడు మురళీధరాచార్యులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం, ప్రసాదం అందజేశారు. అనంతరం సీఐ దంపతులను ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు లక్ష్మణ్‌రావు, తిరుమల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.


జమ్మికుంట: పరీక్షలు చేస్తున్న వైద్యులు, సిబ్బంది


మానకొండూర్: దేవంపల్లిలో...

వైద్యశిబిరం

జమ్మికుంట: పట్టణంలోని చేనేత కార్మికులకు వావిలాల పీహెచ్‌సీ డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. వివిధ ఆరోగ్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పెన్షన్ తీసుకుంటున్న వారికి ఎన్‌సీడీ క్యాంప్‌తో పరీక్షలు చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రభుత్వం అందించే మందులు వాడుకుంటూ ఆర్థిక భారం తగ్గించుకోవాలన్నారు. డాక్టర్ మహోన్నత పటేల్, ఎల్త్ ఎడ్యూకేటర్లు మోహన్‌రెడ్డి, పంజాల ప్రతాప్‌గౌడ్, అరుణ, రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు మంజుల, రజిత, తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలోని దేవంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.వైద్యులు సాయి ప్రసాద్, వెంకటేష్, హెచ్ఎం గోలి జగన్నాథం, ఇన్‌చార్జి హెచ్ఎం ఆది కొమురయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం.రేణుక, పాఠశాల హెల్త్ సూపర్‌వైజర్ హరిణి, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు సుమలత, సుజాత, మంజుల పాల్గొన్నారు.

అరెస్ట్ అక్రమం

శంకరపట్నం: కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయం ముట్టడించనున్నారనే ముందస్తు సమాచారంతో సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌తో పాటు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం అక్రమమని సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆరోపించారు. కేశవపట్నంలో మంగళవారం మాట్లాడారు. కార్యక్రమంలో సదానందం, శ్రీనివాస్, తిరుపతి, దేవయ్య పాల్గొన్నారు.

కేసు నమోదు

జమ్మికుంట: భూ వివాదంలో ఇద్దరిపై మంగళవారం కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. పెద్దంపల్లికి చెందిన కొత్త ఎల్లారెడ్డి భూమిని అదే గ్రామానికి చెందిన కొత్త తిరుపతిరెడ్డి, గణపతిరెడ్డి దున్నుతుండగా అడ్డుకున్న ఎల్లారెడ్డిని చంపుతామని బెదిరించారని బాధితుడు ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని వివరించారు.

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

గన్నేరువరం: కొందరు స్వార్థపరులు కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగిస్తున్నారని ఆరోపిస్తూ ఖాసింపేట గ్రామానికి చెందిన నాయకుడు ఏలేటి సతీశ్‌రెడ్డి పార్టీ, ఇందిరమ్మ గ్రామ కమిటీ డైరెక్టర్‌కు మంగళవారం రాజీనామా చేశారు. ఏళ్లుగా పార్టీలో కొనసాగానని, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపు కోసం కృషి చేశానని, భజన చేసేవారికి ప్రాధాన్యత ఇస్తున్నారని రాజీనామాలో పేర్కొన్నారు.


మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేస్తున్న ప్రిన్సిపల్ రమేశ్, అధ్యాపకులు

విద్యార్థులకు అభినందనలు

జమ్మికుంట: రాష్ట్ర ప్రభుత్వం యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ఎండీ రహమాన్, అరాఫత్, కె.అనిత ప్రతిభ కనబరిచారు. మంగళవారం ప్రిన్సిపల్ డా. రమేశ్ విద్యార్థులకు గోల్డ్‌మెడల్, సర్టిఫికెట్స్ అందజేశారు. డ్రగ్స్‌కు బానిస కావొద్దనే షార్ట్ ఫిల్మ్‌కు విశేష స్పందన వచ్చిందని, సే నో టూ డ్రగ్స్ ప్రోగ్రాంలో భాగమైనందుకు విద్యార్థులను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు. కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ రాజకుమార్, సభ్యులు డా.రవి, ఎల్.రవీందర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న కమిషనర్, అధికారులు


గంగాధరలో..

కాళోజీకి నివాళి

జమ్మికుంట: మున్సిపల్‌లో కమిషనర్ ఎండీ అయాజ్, ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో ప్రిన్సిపల్ రమేశ్ ఆధ్వర్యంలో మంగళవారం కాళోజీ నారాయణ జయంతి నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ భాషా, యాస, సంస్కృతి కోసం నిరంతరం పాటుపడ్డ గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

గంగాధర: మండల పరిషత్ కార్యాలయంలో కాళోజీ జయంతి నిర్వహించారు. ఎంపీడీవో రాము, ఎంపీవో గౌరి రమేశ్,సూపరింటెండెంట్ జీవన్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, టైపిస్టు సంతోష్, జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్‌రావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


ఇల్లందకుంటలో..

ఇల్లందకుంట: తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రాజమల్లు అధ్యక్షతన జయంతి నిర్వహించారు. ఆర్ఐ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.15 లక్షల సాయం



హుజూరాబాద్‌రూరల్ : నాగార్జున డైయిరీ సంస్థలో డ్రైవర్‌గా పనిచేస్తూ ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందిన మూల రాకేశ్ కుటుంబానికి యాజమాన్యం అండగా నిలిచింది. రూ.15 లక్షలు రాకేశ్ కుమార్తె మూల శాన్వి పేరుపై పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి మంగళవారం బాండ్‌ను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశామని డెయిరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో డైయిరీ ఏజీఎం ఆకునూరి సుధాకర్, సీసీఎం మల్లారెడ్డి, సూపర్‌వైజర్ నరేశ్ పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్త జన్మదిన వేడుకలు



హుజూరాబాద్‌రూరల్: మున్సిపాలిటీ పరిధిదమ్మక్కపేట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కుందనపల్లి రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో తాగు, సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారని, ఆపదలో ఉన్న ఎంతోమంది నిరుపేదలను ఆదుకుంటున్నాడని పేర్కొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై సాయికృష్ణ

శంకరపట్నం: హైదరాబాద్‌లో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్‌ను కేశవపట్నంలో ఫొటోగ్రాఫర్లు ఆవిష్కరించారు.జిల్లా అధ్యక్షుడు రవి, మండల అధ్యక్షుడు సంపత్, చందు, భూమన్న, కుమార్, రమేశ్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి పిలుపునిచ్చారు. మంగళవారం చిగురుమామిడిలో ఎస్సై సాయికృష్ణ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు చందు, చిగురుమామిడి మండల ఫొటో గ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్, గౌరవ సలహాదారులు కనుకయ్య, సదానందం, పెనుకుల సురేశ్, ప్రధానకార్యదర్శి అనిల్‌కుమార్, కోశాధికారి వెంకటేశ్ తదితరులున్నారు.